# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 353 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 10-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## కౌన్‌బనేగా ఢిల్లీ సీఎం

- మోడీ అమెరికా టూర్ తర్వాతే అంటూ అధిష్టానం సంకేతాలు
- కుర్చీ కోసం పెరుగుతున్న పోటీ
- టెన్షన్‌లో ఆశావహులు


న్యూఢిల్లీ
ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుపై కసరత్తు చేస్తోంది. అయితే ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడుతున్న నేతల సంఖ్య పెరిగిపోతోంది. కొందరు సిట్టింగ్ ఎంపీలు కూడా సీఎం పదవిపై కన్నేశారు. అయితే ఎన్నికైన శాసనసభ్యుల్లో ఎవరో ఒకరిని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడానికే బీజేపీ కేంద్ర

-మిగతా 2 లో

# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

## రాష్ట్రాల హక్కులు హరిస్తున్నారు

- అన్నింటా ఆయన పెత్తనాన్నే కోరుకుంటున్నారు
- రాష్ట్రాల హక్కులు హరిస్తున్నారు
- జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన సరికాదు
- కాంగ్రెస్‌పార్టీగా మేమూ, మా ఆలోచనలు మారాలి
- పీవీకి కాంగ్రెస్ చాలా చేసింది
- కేరళ మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





హైదరాబాద్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
'ఒకే వ్యక్తి-ఒకే పార్టీ' అనేదే ప్రధానమంత్రి నరేంద్రమోడీ రహస్య అజెండా అనీ, దానికే ఆయన 'ఒకేదేశం-ఒకే ఎన్నిక' అని పేరు పెట్టుకున్నారని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. వార్డు, సర్పంచ్ ఎన్నికలు మొదలు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల వరకు మొత్తంగా ఆయన పెత్తనాన్నే

-మిగతా 2 లో



## ఛత్తీస్‌గఢ్‌లో నెత్తుటేర్లు

- 31 మంది మావోయిస్టులు ఇద్దరు జవాన్లు మృతి
- బీజాపూర్ అడవుల్లో భీకర యుద్ధం
- వివరాలు వెల్లడించిన బస్తర్ ఐజీ సుందర్‌లాల్

చర్ల(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, నారాయణపూర్‌లను ఆనుకుని ఉన్న మహారాష్ట్ర సరిహద్దులోని ఇంద్రావతి జాతీయ ఉద్యానవనం ప్రాంతంలోని దండకారణ్యంలో ఆదివారం మావోయిస్టులు, పోలీసులకు మధ్య

-మిగతా 2 లో



## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

-నేడు ఇందిరాపార్కు వద్ద మహాధర్నా
- తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపు

-హైదరాబాద్
కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక సోమవారం ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నది. బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేస్తున్నది. ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని వేదిక విజ్ఞప్తి చేసింది. కార్మిక, రైతు,

-మిగతా 2 లో

## అణు చట్టాల సవరణ

- మోడీ విదేశీ పర్యటన నేపథ్యంలో కేంద్రం ప్రకటన
- అమెరికా, ఫ్రాన్స్ కంపెనీలకు ఆమోదం



న్యూఢిల్లీ
అణు బాధ్యతా చట్టాన్ని, అణు ఇంధన చట్టాన్ని సవరిస్తానని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం అమెరికా, ఫ్రాన్స్ పర్యటనకు బయలుదేరుతున్న నేపథ్యంలో

-మిగతా 2 లో

## సన్నపు వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

- షరతులు లేకుండా పండిన కందులను కొనుగోలు చేయాలి
- సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి
- బీఆర్‌ఎస్‌ది జగమంత పాలన.. కాంగ్రెస్‌ది సగమంత పాలన
- ఎన్నికల ముందు హామీల కోతలు..
- ఎన్నికల తర్వాత వాగ్దానాల అమలులో కోతలు
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



-సిద్దిపేట
48 గంటల్లో కొనుగోలు చేసిన వడ్లకు డబ్బులు ఇస్తున్నామని బోగస్ మాటలు మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. చేతలు మాత్రం చేదుగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్ల కొనుగోలుకు రావలసిన రూ 432 కోట్ల బోనస్‌ను వెంటనే రైతుల అకౌంట్‌లో జమ చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్

-మిగతా 2 లో

## కాంగ్రెస్ కులగణన

# తప్పుల తడక



- బీసీల జనాభాను కావాలనే తగ్గించారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి
- నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుల తడకని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆ పార్టీ బీసీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఆరోపించారు. ఎన్నికల ముందిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ హామీని తుంగలో తొక్కేందుకే బీసీల జనాభాను తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై తమ పార్టీ శాసనసభ, శాసనమండలిలో నిరసన తెలిపిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో బలహీన వర్గాలు

-మిగతా 2 లో



## ఎంఐఎం ఎఫెక్ట్

- ఢిల్లీ అసెంబ్లీకి రెండు స్థానాల్లో పోటీ
- మైనారిటీ ప్రజల ఓట్లను చీల్చిన పతంగి
- ముస్తాఫాబాద్‌లో బీజేపీ విజయానికి బాటలు
- ఓఖ్లాలో ఆప్ మెజారిటీకి గండి

న్యూఢిల్లీ :
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్‌లు వేర్వేరుగా పోటీ చేయటం బీజేపీ విజయానికి చాలా చక్కగా కలిసి వచ్చింది.

-మిగతా 2 లో



## మణిపూర్ సీఎం బీరెన్ రాజీనామా

- ఈశాన్య రాష్ట్రంలో కీలక పరిణామం
- రెండేండ్లుగా కొనసాగుతున్న హింస బీరెన్ సింగ్ మెడకు
- ఆడియో క్లిప్‌ల వ్యవహారం
- భద్రతా సంస్థలు అప్రమత్తంగా ఉండాలి
- కేంద్ర హౌంమంత్రిత్వ శాఖ ఆదేశాలు

ఇంఫాల్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఢిల్లీలో బీజేపీ గెలిచినా.. ఇంతవరకూ సీఎం అభ్యర్థిని ఖరారు చేయలేదు. మరోవైపు, మణిపూర్‌లో రాజకీయ సంక్షోభం నెలకొన్నది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

-మిగతా 2 లో

నీలగిరి ఎక్స్‌ప్రెస్

సోమవారం 10 ,ఫిబ్రవరి 2025

# దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

(మొదటి తరువాయి)

కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కూడా ప్రధాని మోడీ వస్తున్నారంటే దేశంలో రాజకీయ పరిస్థితులు ఏ దిశగా సాగుతున్నాయో అర్థమవుతున్నదని చెప్పారు. దేశంలో కుటుంబ నియంత్రణ పాటించాలని నిబంధన విధించింది కేంద్ర ప్రభుత్వమేననీ, దాన్ని సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాదిరాష్ట్రాలను ప్రశంసించాల్సింది పోయి, నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ఓట్లు, సీట్లలో కోతలు ఎలా పెడతారని ప్రశ్నించారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో మళయాళీ దినపత్రిక మాతృభూమి ఆధ్వర్యంలో ఆదివారం 'ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్' సదస్సు నిర్వహించారు. దీనిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సభికులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ నినాదం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. సమగ్ర కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ ప్రతి దాన్నీ తమ నియంత్రణలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారనీ, ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని చెప్పారు. రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలని అభిలషించారు. ప్రజలే కేంద్రాన్ని ప్రశ్నించేలా పోరాట స్ఫూర్తిని రగిలించాల్సిన అవసరం ఏర్పడుతున్నదని తెలిపారు. దీనికోసం అవసరమైతే తాను చొరవ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. బీజేపీ విషయంలో విపక్ష పార్టీలకు ఒకే అభిప్రాయం ఉన్నా, కలిసి సాగలేకపోతున్నారనీ, దీనికి పరిష్కారం ఏమిటని సభికులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ స్పందించారు. దానికోసమే ఇండియా కూటమి ఏర్పాటు చేశామనీ, అయితే అందరూ అన్నీ కోరుకోవడం వల్లే సమస్య ఏర్పడుతున్నదని విశ్లేషించారు. దీనికి ఢిల్లీ, హర్యానా ఎన్నికలను ఉదహరించారు. హర్యానాలో కేజ్రీవాల్ కాంగ్రెస్‌ను దెబ్బతీశారనీ, ఢిల్లీలో అది ఆయనకు ప్రతికూలమై, బీజేపీ లాభపడిందని విశ్లేషించారు. నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లకు అదనంగా 50 శాతం సీట్లు పెంచాలని తాను ప్రధాని మోడీని కోరానని చెప్పారు. అలాకాకుండా జనాభా ప్రాతిపదికన సీట్లునిర్ణయిస్తే, ఇప్పుడున్న సీట్లను కూడా దక్షిణాది రాష్ట్రాలు కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లతోనే కేంద్రంలో అధికారంలోకి రావచ్చనీ, అప్పుడు దక్షిణాది అవసరం వారికి ఉండదనీ, ఇది పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషించారు. ఒకే దేశం-ఒకే ఎన్నికను కాంగ్రెస్‌పార్టీ అంగీకరించబోదని స్పష్టంచేశారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చాలని ప్రధాని మోడీ ఆకాంక్షిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రాల హక్కుల్ని కేంద్రం లాగేసుకుంటున్నదనీ, సెంట్రల్ యూనివర్సిటీలు ఉన్నా, రాష్ట్ర యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను కూడా కేంద్రమే నియమిస్తామని ప్రతిపాదిస్తున్నదని చెప్పారు. నదుల అనుసంధానంలోనూ ఇదే విధానాన్ని కేంద్రం కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగంలో కేంద్ర జాబితా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితాలను నిర్ణయించారనీ, కానీ ప్రధాని మోడీ మాత్రం అంతా కేంద్రం చేతిలోనే ఉండాలనుకుంటున్నారని ఆక్షేపించారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక వంటి విషయాలపై ప్రజా ఉద్యమాలు అవసరమని అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ సరైన గౌరవం ఇవ్వలేదని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, అదంతా బీజేపీ, నరేంద్ర మోడీ, వాట్సాప్ యూనివర్సిటీ సృష్టి అని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పీవీ నర్సింహారావుకు గ్రామ సర్పంచ్ మొదలు రాష్ట్ర మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి, ఏఐసీసీ అధ్యక్షునిగా అనేక అవకాశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. ఏఐసీసీ అధ్యక్షులుగా, కేంద్ర హోం మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయిపటేల్‌కు కూడా ఆర్‌ఎస్‌ఎస్ ముద్ర వేసి, తాము ఆయన వారసులం అని బీజేపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు.

## కౌన్‌బనేగా ఢిల్లీ సీఎం

(మొదటి తరువాయి)

నాయకత్వం సుముఖంగా ఉన్నదని తెలుస్తోంది. ఎంపీల్లో ఒకరిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తే రెండు ఉప ఎన్నికలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎంపీ పదవి కి రాజీనామా చేస్తే ఖాళీ అయ్యే స్థానానికి ఒక ఎన్నిక, ఆరు నెలల్లోగా ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి మరో ఎన్నిక అవసరమవుతాయి. న్యూఢిల్లీలో ఆప్ అగ్రనేత కేజ్రీవాల్‌ను ఓడించి జెయింట్ కిల్లర్‌గా పేరు తెచ్చుకు న్న పర్వేష్ వర్మకే ఎక్కువ అవ కాశాలు ఉన్నాయని అంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేష్ వర్మ వెస్ట్ ఢిల్లీ లోక్‌సభ స్థానం నుండి రెండుసార్లు విజయం సాధించారు. జాట్ కులానికి చెందిన వాడు. ఆ సమాజంలో ఆయనకు గట్టి పట్టుంది. శాసనసభ ఎన్నికల్లో జాట్లు బీజేపీకే కొమ్ము కాశారు. ఆప్ ప్రభుత్వ హయాంలో బీజేపీ శాసనస భాపక్ష నేతగా వ్యవహరిం చిన విజేందర్ గుప్తా కూడా సీఎం పదవికి పోటీ పడుతున్నారు. ఆయన రోహిణి స్థానంలో హ్యాట్రిక్ విజయం సాధించి శాసనసభలో ప్రవేశిస్తున్నారు. 'ముఖ్యమంత్రి పదవిపై ఇప్పుడే ఏమీ చెప్పలేము. పార్టీ నాయకత్వం తొందరపాటు నిర్ణయం తీసుకోదు. ప్రధాని నరేంద్ర మోడీ శు క్రవారం అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాతే ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది' అని బీజేపీ వర్గాలు తెలి పాయి. మరోవైపు అందరినీ ఆశ్చర్య పరుస్తూ కొత్త వ్యక్తిని తెర పైకి తెచ్చే అవకాశాలూ ఉన్నాయని అంటున్నారు. ఎందుకంటే బీజేపీకి ఆ చరిత్ర ఉంది.

**అమిత్ షాతో నడ్డా కీలక భేటీ..**

ఢిల్లీ సీఎం అభ్యర్థి ఎంపికపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఢిల్లీలో భేటీ అయ్యారు.అంతకు ముందు ప్రధాని మోడీ సహా పలువురు కీలక నేతలు ఇదే అంశంపై చర్చించగా.. తాజా భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త సీఎం ఎంపిక విషయంలో అనేక సమీకరణాలను దష్టిలో ఉంచుకొని కమలనాథులు విస్త త సంప్రదింపులు జరుపుతున్నట్లు లీకులు వస్తున్నాయి. అయితే, సీఎం ఎంపిక విషయంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అనుసరించిన రాజకీయ వ్యూహం ఢిల్లీకీ మినహాయింపు కాకపోవచ్చని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# సన్నపు వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

(మొదటి తరువాయి)

చేశారు. సిద్దిపేట పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బోనస్ డబ్బులు చెల్లించాలని, ఇతర సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అయిందని, సన్న వడ్లకు బోనస్ బోగస్, రైతు భరోసా బోగస్, పంటల బీమా బోగస్ అని అన్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉత్తర కుమారుని మాటలు మాట్లాడుతున్నారని, రైతులకు క్షమాపణ చెప్పాలని, పాలాభిషేకాలు ఎందుకని ప్రశ్నించారు. గట్ల మల్యాలకు చెందిన రైతులు ఆదివారం ఉదయం తనను కలిసి బోనస్ డబ్బులు పడలేదని చెప్పడంతో తన నియోజకవర్గమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్లకు బోనస్ పడలేదన్న విషయం తెలిసిందని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వెళ్తే రైతులు, ప్రజలే అభిషేకాలు చేస్తారని ఎద్దేవా చేశారు. అలాగే, రైతులు పండించిన కందులను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయడానికి సీఎం అనుమతివ్వాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేటలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కానీ ప్రభుత్వం ఎకరాకు మూడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తానని చెప్పడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనన్నారు. ఎకరాకు 6 నుంచి 10 క్వింటాళ్ల వరకు కందులు పండుతాయన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో కందులకు రూ 400 బోనస్ అని చెప్పిందని, మద్దతు ధర రూ 7500 ఉందని, బోనస్‌తో కలుపుకొని రూ 7900కి కందులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతుల పంటలను ఆన్‌లైన్ పొందుపరచకపోవడంతో కొంతమందివి మిస్ అయ్యాయని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రైతు అని, ఈ విషయంపై ఆయన స్పందన లేదని ఆరోపించారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకే బయట అమ్ముకుంటున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.

# ఛత్తీస్‌గఢ్‌లో నెత్తుటేర్లు

(మొదటి తరువాయి)

జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇద్దరు జవాన్లు మృతిచెందగా, మరో ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలైనట్టు బస్తర్ ఐజీ సుందర్‌లాల్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే ఇది రెండో భారీ ఎన్‌కౌంటర్. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా, ఆదివారం ఉదయం ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దు నేషనల్ పార్క్ కీకారణ్యంలో డీఆర్జీ, ఎస్‌టీఎఫ్ బస్తర్ ఫైటర్స్ సంయుక్తంగా సుమారు 300 మంది భద్రతా బలగాలతో అడవిలో ఆదివారం తెల్లవారుజాము నుంచే గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సమయంలో కాల్పులు మొదలుకావడంతో భద్రతాదళాలు ప్రతిస్పందించాయి. హోరాహోరీగా సాగిన కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని, మృతదేహాలను సైనికులు స్వాధీనపరచుకున్నారని సుందర్‌లాల్ తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు కూడా మృతి చెందారని, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్టు చెప్పారు. చనిపోయిన సైనికుల్లో డీఆర్‌డీ హెచ్‌సీ నరేష్ ధ్రువ్, ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ వాసిత్ రౌటే ఉన్నారు. గాయపడిన వారిలో డీఆర్‌జీ కానిస్టేబుల్ జగ్గు కల్మ, ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ గులాబ్ మాండవి ఉన్నారు. కాగా, ఘటనాస్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో నేషనల్ పార్క్ ఇంద్రావతి కమిటీ తోపాటు తెలంగాణ మావోయిస్టు పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు 76 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. కాగా, ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్టు సమాచారం. ఛత్తీస్‌గఢ్ పోలీసులు చెబుతున్న దానిప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి మావోయిస్టుల వ్యతిరేక ఆపరేషన్లు ఊపందుకున్నాయి. భద్రతా దళాలు జరిపిన ఎన్‌కౌంటర్లలో.. ఇప్పటివరకు 219 మంది మావోయిస్టులను హతమార్చినట్టు అధికారవర్గాలు పేర్కొంటున్నాయిద

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

(మొదటి తరువాయి)

కార్మిక, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేంద్రం బడ్జెట్‌లో భారీ కోతలు పెట్టింది. ముఖ్యంగా కార్మికులకు నెలకు వేతనం రూ. 26వేలు ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించుకోలేదు. ఉపాధి కూలీలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత పెట్టి ఆయా వర్గాలను ఉపాధికి దూరం చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించి, రైతులను కూలీలుగా మార్చేందుకు కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించింది. మైనార్టీ, దళిత, గిరిజనుల అభివృద్ధిని నిర్వీర్యం చేసేలా బడ్జెట్ కేటాయింపులు చేసింది. ఈనేపథ్యంలో బడ్జెట్‌లో సవరణలు చేయాలనే డిమాండ్‌తో నేడు మహాధర్నాకు ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపునిచ్చింది. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, కేవీపీఎస్, టీజీఎస్, ఆవాజ్, తెలంగాణ వృత్తిసంఘాల సమన్వయ కమిటీ, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పీఎన్ఎం, పట్నం, ఆదివాసీ గిరిజన సంఘం తదితర సంఘాల ఆధ్వర్యంలో ఈ మహాధర్నా జరుగుతున్నది.

## మణిపూర్ సీఎం బీరెన్ రాజీనామా

(మొదటి తరువాయి)

చేశారు. బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా, మణిపూర్ ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి రాజ్‌భవన్‌కు వచ్చిన ఆయన.. గవర్నర్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు. అయితే ఈ నిర్ణయానికి ముందు.. బీరెన్ సింగ్ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా కలిశారు. ఇంతలో, హోం మంత్రిత్వ శాఖ అన్ని భద్రతా సంస్థలను హై అలర్ట్‌లో ఉండాలని ఆదేశాలు జారీచేసింది.చాలా కాలంగా, బీరెన్ సింగ్ పట్ల బీజేపీ ఎమ్మెల్యేల్లో ఆగ్రహం ఉన్నది. గతేడాది అక్టోబర్‌లో మణిపూర్‌లోని 19 మంది బీజేపీ ఎమ్మెల్యేలు బీరెన్‌సింగ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోడీకి లేఖ పంపారు. ఈ లేఖపై సంతకం చేసిన వారిలో అసెంబ్లీ స్పీకర్ తోక్‌చోమ్ సత్యబ్రత సింగ్, మంత్రులు తొంగం విశ్వజిత్ సింగ్, యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ ఉన్నారు. మణిపూర్‌లో ఇంకా శాంతి ఎందుకు పునరుద్ధరించబడలేదని ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. త్వరగా పరిష్కారం దొరకకపోతే, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలనే డిమాండ్ వస్తుందని వివరించార. మణిపూర్ హింసను చల్లార్చటానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని మోడీని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినా.. ఇంతవరకూ ఆయన అక్కడికి వెళ్లలేదు. పైగా, స్థానికులను అణగదొక్కటానికి భద్రతాబలగాలు మరింతగా పెంచి అక్కడి ప్రజల్లో అగ్గిరాజేశారు. దీనికితోడు సీఎం అల్లుడు, మంత్రుల ఇండ్లపై దాడులు పెరిగిపోవటంతో.. బీరెన్ రాజీనామా చేయక తప్పలేదు. రెండేండ్లుగా కొనసాగుతున్న హింస మణిపూర్‌లో జాతిహింస చాలా కాలంగా తీవ్రమైన సమస్యగా మారింది.

## కాంగ్రెస్ కులగణన తప్పుల తడక

(మొదటి తరువాయి)

ఆందోళనలతో ఉన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇండ్ల కేటాయింపులు, ఆరు గ్యారంటీలు తదితర ప్రభుత్వ పథకాల్లో తమ వాటా తగ్గుతుందేమోనని వారు భయపడుతున్నారు. బీసీ డిక్లరేషన్ పేరిట కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున వాగ్దానాలు చేసింది. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. బీసీలకు రూ. లక్ష కోట్ల బడ్జెట్ పెడతామనీ, సబ్ ప్లాన్ తీసుకొస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కాంగ్రెస్ పార్టీ చెప్పించింది. ఏడాది గడిచినా బీసీ డిక్లరేషన్ కోసం నయా పైసా కేటాయించలేదు. కొత్తగా బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఒక్కో కార్పొరేషన్ రూ.50 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చేసిన వాగ్దానం అమలుకు నోచుకోలేదు. 22 లక్షల మందిని బీసీ జాబితా నుంచి తొలగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ బిల్లుకు చట్టబద్దత కల్పిస్తామని ఇచ్చిన మాటను సైతం కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఉల్టా చోర్ కోత్వాల్‌కు డాంటే అన్నట్టు బీఆర్ఎస్‌ను విమర్శించడం ఆ పార్టీకే చెల్లిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. శాసనసభ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ కేవలం 19 సీట్లు మాత్రమే ఇచ్చిందనీ, అసెంబ్లీ, పార్లమెంటుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి పైగా బీఆర్ఎస్ బీసీలకు సీట్లిచ్చిందని గుర్తు చేశారు.

## ఎంఐఎం ఎఫెక్ట్

(మొదటి తరువాయి)

దీంతో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాషాయపార్టీ ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నది. అయితే, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ పార్టీ ఏఐఎంఐఎం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ప్రభావాన్నే చూపింది. పతంగి పార్టీ రెండు స్థానాల్లో పోటీ చేయగా.. ఒక స్థానంలో ఆప్ మెజారిటీ తగ్గింది. ముస్లింలు అధికంగా ఉండే మరొక స్థానంలో ఓట్లు చీలిపోవ టంతో బీజేపీ సులువుగా విజయం సాధించగలిగింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి ఏఐఎంఐఎం పోటీ చేసింది. ఆ పార్టీ ఒక్క సీటూ గెలవలేదు. అయితే, ఈ పార్టీ పోటీ చేయటం మైనారిటీ ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బీజేపీకి కలిసి వచ్చింది. మైనారిటీ ఓట్లను ఏఐఎంఐఎం చీల్చటం ద్వారా అది కాషాయపార్టీకి లాభాన్ని చేకూర్చిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఈ పార్టీ ఢిల్లీ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులను బరిలో నిలిపింది. ఓఖ్లా నుంచి షిఫా ఉర్ రెహ్మాన్ ఖాన్, ముస్తాఫాబాద్ నుంచి తాహిర్ హుస్సేన్‌లను రంగంలోకి దింపింది. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ఏఐఎంఐఎం మూడో స్థానంలో నిలవగా.. కాంగ్రెస్‌ను నాలుగో స్థానానికి వెళ్లేలా చేసింది.

## అణు చట్టాల సవరణ

(మొదటి తరువాయి)

కేంద్రం ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈ ప్రకటన ఆ రెండు దేశాల అణు ఇంధన కంపెనీలకు ఉత్సాహాన్ని ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే వాటి ప్రాజెక్టుల విషయంలో గత పదిహేను సంవత్సరాలుగా ప్రతిష్టంభన కొనసాగుతోంది. చట్టపరమైన చిక్కులే దీనికి కారణం. 2015లో చేసిన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరికి ఈ నెల 1న బడ్జెట్ సమర్పణ సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటన పూర్తి భిన్నంగా ఉంది. మహారాష్ట్రలోని జైతాపూర్ వద్ద ఆరు ఈపీఆర్ 1650 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణానికి సంబంధించి 2009తో ఎలక్ట్రిసైట్ డి ఫ్రాన్స్ (ఈడీఎఫ్)తో అవగాహనా ఒప్పందం కుదిరింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కొవ్వూరులో ఆరు ఏపీ 1000 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణానికి సంబంధించి అమెరికాకు చెందిన వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్ కంపెనీ (డబ్ల్యూఈసీ)తో కూడా 2012లో ఎంఓయూ కుదిరింది. అయితే చట్టపరమైన అవరోధాల కారణంగా రియాక్టర్ల నిర్మాణం ముందుకు సాగలేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అడుగు ముందుకు పడుతుందని చెబుతున్నారు. లక్ష్య సాధన కోసం ప్రైవేటు భాగస్వామ్యం తప్పనిసరి అని, అందుకే అణు ఇంధన చట్టాన్ని, అణు నష్టానికి సంబంధించిన పౌర బాధ్యతా చట్టాన్ని సవరించాలని నిర్ణయించామని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. అణు విపత్తు సంభవించినప్పుడు జరిగే నష్టానికి బాధితులకు పరిహారం అందేలా చేయడం ఈ చట్టం ఉద్దేశం. అంతేకాక ఆ నష్టానికి ఎవరు బాధ్యత వహించాలో కూడా చట్టం నిర్దేశిస్తుంది. చట్టంలోని ఈ నిబంధనల కారణంగా విదేశీ కంపెనీలు మన దేశంతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి వెనుకాడుతున్నాయని ప్రభుత్వం చెబుతోంది. అందుకే వీటిని సవరించాలని నిర్ణయించామని అంటోంది. 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2033 నాటికి ఐదు స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల (ఎస్ఎంఆర్)తో ఉత్పత్తి ప్రారంభించడానికి రూ.20,000 కోట్లు కేటాయించింది.






## వ్యవసాయ విస్తరణ అధికారులకు

# డిజిటల్ కష్టాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఈ ఎండాకాలం సీజను లో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పంట పొలాలను సందర్శిస్తూ వ్యవసాయ శాఖ పోర్టల్ లో ఆన్ లైన్ చేసే ప్రక్రియ గత సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ అగ్రి మిషన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటల వివరాలను డిజిటల్ టెక్నాలజీ సహకారంతో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రాష్ట్రంలోని ప్రతి గుంట భూమిని ప్రత్యక్షంగా సందర్శించిన తర్వాతనే వ్యవసాయ శాఖ పోర్టల్ లో నమోదు చేపించనున్నారు. వాస్తవానికి ఈ ప్రక్రియ గత వాన కాలం సీజన్ లోనే ప్రారంభం కాగా క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందుల దృష్ట్యా ఈ డిజిటల్ పంట సర్వేను రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు మూకుమ్మడిగా బహిష్కరించారు. కాగా ఈ ఎండాకాలం సీజన్ కు సంబంధించి గతవారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ పంట సర్వేను వ్యవసాయ విస్తరణ అధికారులు చేపడుతున్నారు.




### రైతు భాగస్వామ్యం లేకుండా పంట సర్వే సాధ్యమేనా?

ప్రస్తుతం వ్యవసాయ శాఖ అధికారులు చేపడుతున్న డిజిటల్ పంట సర్వే అనేది పూర్తిగా రెవెన్యూ అధికారులు రూపొందించిన పంట భూముల కెడస్ట్రియల్ మ్యాప్స్ ఆధారంగానే చేపడుతున్నారు. రాష్ట్రంలో కేవలం 60 నుండి 70% మేరకు మాత్రమే కెడస్ట్రియల్ మ్యాపులు అందుబాటులో ఉండగా చాలా ప్రాంతాల్లో ఈ మ్యాపులో చూపిస్తున్న సర్వే నంబర్లు మోకా మీద ఉన్న సరైన సర్వే నెంబర్లకు చాలా వ్యత్యాసం కనిపించడం విశేషం. అంతేకాకుండా ఈ కెడస్ట్రియల్ మ్యాపులు కేవలం బేస్ సర్వే నంబర్లను మాత్రమే సూచిస్తునాయి. కానీ రాష్ట్రంలో 70% మేరకు ప్రతి బేస్ సర్వే నంబర్లలో సబ్ డివిజన్లు, బై నంబర్ లు ఉన్నాయి. సాధారణంగా ఒక బేస్ సర్వే నంబర్ లో ముగ్గురు లేదా నలుగురు రైతులకు బై నంబర్లలో భూములు ఉన్న సందర్భాలలో రైతుల భాగస్వామ్యం లేకుండా 100% ఈ కెడస్ట్రియల్ మ్యాపుల ఆధారంగానే ఈ బై నంబర్ లను గుర్తిస్తూ పంట సర్వే చేపట్టే అవకాశం లేదు. క్షేత్రస్థాయిలో ఉన్న ఇటువంటి సంక్లిష్టమైన పరిస్థితుల మధ్య రైతుల యొక్క భాగస్వామ్యం లేకుండా వ్యవసాయ విస్తరణ అధికారులే క్షేత్రస్థాయిలో తిరుగుతూ చేపడుతున్న ఈ పంట సర్వే ద్వారా వచ్చే డేటా ఖచ్చితత్వం పై నిపుణులు పలు సందేహాలను వ్యక్త పరుస్తున్నారు.

### మహిళా అధికారుల భద్రత పై కానరాని పట్టింపు...

డిజిటల్ పంట సర్వే నిజానికి గత వానకాలం సీజన్ నుండే అమలు చేయాల్సి ఉండగా ఈ డిజిటల్ పంట సర్వేలో భాగంగా ఇటు రైతులు గాని, అటు ఇతర సహాయక సిబ్బంది తోడు లేకుండా వ్యవసాయ విస్తరణ అధికారులు మాత్రమే ఒంటరిగా నిర్జన ప్రదేశాలలో పంట పొలాలలో తిరుగుతూ డిజిటల్ సర్వే చేపట్టాలని వ్యవసాయ శాఖ సూచించడంతో మహిళా అధికారుల భద్రత, గర్భిణీ మహిళలు, అంగవైకల్యం కలిగిన ఉద్యోగులకు ఎదురయ్యే దృష్ట్యా, మరియు క్షేత్రస్థాయిలో వన్యమృగాలు, విష జంతువులు, పొలం చుట్టూ ఏర్పాటు చేసిన కరెంటు తీగల నుండి ఎదురయ్యే ప్రాణ నష్టాల దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు మొక్కుబడిగా ఈ డిజిటల్ పంట సర్వే ను బహిష్కరించారు. కాగా సర్వే చేపడుతున్న అధికారుల భద్రతకు సంబంధించి ఎటువంటి ఏర్పాట్లు చేయకుండానే వారితో ఎండాకాలం పంట సర్వే చేపించడం పట్ల ఉన్నతాధికారుల తీరుపై వ్యవసాయ విస్తరణ అధికారులు తీవ్ర అసహనాన్ని వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంట పొలాల సందర్శన కు వెళ్తున్న మహిళా ఏఈఓ లకు తోడుగా ఐకెపి విఓఏ లను కానీ ఈజియస్ గ్రామ సిబ్బందిని తోడుగా పంపించే ఏర్పాట్లు చేయాలని ఏఈఓ లు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.

అలాగే గర్భిణీ మహిళలు, వికలాంగులు, తీవ్ర మైన వ్యాధుల బారిన పడిన ఏఈఓ లతో పాటుగా 55 ఏండ్లు దాటిన వయోధికులను ఈ డిజిటల్ పంట సర్వే నుండి మినహాయించాలని ఏఈఓ డిమాండ్ చేస్తున్నారు.

### పని చెయ్యని సర్వర్... ప్రయివేట్ యాప్ తో ఇక్కట్లు


రాష్ట్ర వ్యాప్తంగా 2,600 మంది ఏఈఓ లు ప్రస్తుతం డిజిటల్ పంట సర్వే లో తలమునకలై ఉన్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఈ డిజిటల్ పంట సర్వే కొరకు ప్రయివేట్ ఏపీకే సాఫ్ట్ వేర్ లను వినియోగిస్తుండటం తో ఈ యాప్ లను ఇన్ స్టాల్ చేసుకునే ఏఈఓ ల మొబైల్ ఫోన్ లలో ఉండే తమ వ్యక్తిగత డేటా భద్రత పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వ్యవసాయ శాఖ 8 ఏండ్ల క్రితం ఏఈఓ లకు ఇచ్చిన ట్యాబ్ లు పాడైపోవడం తో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఏఈఓ లు ప్రభుత్వ కార్యక్రమాలు, సర్వే లకు తమ వ్యక్తిగత మొబైల్ ఫోన్ లను వాడుతుండటం తో ఈ ప్రయివేట్ ఏపీకే సాఫ్టువేర్ ల వల్ల తమ మొబైల్ ఫోన్ లోని డేటా కు సేఫ్టీ లేకుండాపోతోంది అని ఏఈఓ లు వాపోతున్నారు. క్షేత్ర స్థాయిలో ఈ ప్రయివేట్ యాప్ లు సరిగా పనిచేయక ఏఈఓ లు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొబైల్ త్వరగా హీట్ ఎక్కడం, సాఫ్ట్ వేర్ ఆగిపోవడం, ఒక రోజులో సుమారుగా 4 నుండి 5 గంటల పాటు సర్వర్ సమస్యలు ఉత్పన్నం కావడం తో సర్వే కొరకు గ్రామాలకు దూరంగా పంట పొలాలకు వెళ్లిన ఏఈఓ లు అక్కడే చెట్ల కింద వేచి ఉండే పరిస్థితులు ఎదురవ్వడం శోచనీయం గా మారింది.

### రాజ్ కుమార్ బాదావత్
### చైర్మన్, తెలంగాణ ఏఈఓ ల ఐక్యవేదిక.



డిజిటల్ పంట సర్వే అనేది చాలా కష్టతరమైన ప్రక్రియ. వికలాంగులు, గర్భిణీ మహిళలలు, తీవ్ర మైన వ్యాధి గ్రస్థ ఏఈఓ లు మరియు వయోధికులను ఈ డిజిటల్ పంట సర్వే నుండి మినహాయించాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నాము. పంట సర్వే జరుగుతున్న సమయం లో మహిళా అధికారులకు తోడుగా ఐకెపి విఓఏ లేదా ఈజియస్ సిబ్బందిని పంపాలి. రైతు భాగస్వామ్యం లేకుండా పంట సర్వే చేపట్టడం సాధ్యం అవ్వదు. అలాగే ప్రయివేట్ యాప్ ల వల్ల మేము మా యొక్క వ్యక్తిగత సమాచార భద్రత విషయం లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము.





## తెలుగు పంచాంగం 10/2/2025,సోమవారం

**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:48
సూర్యాస్తమయం: సాయంత్రం 6:12
**తిథి:**
శుక్ల పక్ష త్రయోదశి – ఫిబ్రవరి 9 సాయంత్రం 7:25 నుండి ఫిబ్రవరి 10 సాయంత్రం 6:57 వరకు
శుక్ల పక్ష చతుర్దశి – ఫిబ్రవరి 10 సాయంత్రం 6:57 నుండి ఫిబ్రవరి 11 సాయంత్రం 6:58 వరకు
**నక్షత్రం:**
పునర్వసు ఫిబ్రవరి 9 సాయంత్రం 5:52 నుండి ఫిబ్రవరి 10 సాయంత్రం 6:00 వరకు
పుష్యమి ఫిబ్రవరి 10 సాయంత్రం 6:00 నుండి ఫిబ్రవరి 11 సాయంత్రం 7:29 వరకు
**శుభ సమయాలు:**
అమృతకాలం: ఉదయం 9:05 నుండి 10:41 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:07 నుండి 12:53 వరకు
**అశుభ సమయాలు:**
రాహుకాలం: ఉదయం 8:13 నుండి 9:38 వరకు
యమగండం: ఉదయం 10:59 నుండి మధ్యాహ్నం 12:24 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 11:50 నుండి 12:36 వరకు, మధ్యాహ్నం 2:56 నుండి 3:42 వరకు
వర్జ్యం: రాత్రి 11:12 నుండి ఫిబ్రవరి 11 ఉదయం 12:49 వరకు
**పండితుల సూచన:**
సోమవారం రోజున పార్వతీపతిని పూజించడం విశేష శ్రేయస్సును అందిస్తుంది. శివాభిషేకం, శివపార్వతీ పూజ శుభఫలితాలను అందిస్తాయి.

# కేజ్రీవాల్ ను ఓడించిన వ్యక్తి.. ఎవరీ పర్వేష్ వర్మ..?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించిన వ్యక్తి ఎవరా అని ఇప్పుడంతా ఆరా తీస్తున్నారు. కాబోయే ఢిల్లీ సీఎం పర్వేష్ వర్మ అనడంతో ఈయన పేరు ప్రస్తుతం దేశమంతటా హాట్ టాపిక్‌గా మారింది.

**– ఢిల్లీ మాజీ సీఎం కుమారుడు..**
ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే పర్వేష్ సాబిబ్ సింగ్ వర్మ. 1996 ఫిబ్రవరి 26వ తేదీ నుంచి 1998 అక్టోబర్ 12 వరకు పర్వేజ్ తండ్రి సాహిబ్ సింగ్ వర్మ సీఎంగా పనిచేశారు. జాట్ కుటుంబానికి చెందిన ఇతడు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ చేసి 2013లో రాజకీయ జీవితం మొదలుపెట్టాడు. బీజేపీ తరపున 2013 నుంచి 2014 మధ్య మెహ్‌రౌలి నియోజకవర్గంలో గెలిచి ఢిల్లీ అసెంబ్లీ శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాడు. తర్వాతి ఏడాదే పశ్చిమ ఢిల్లీ నియోజకవర్గం నుంచి 2 లక్షల 68 వేల పైచిలుకు ఓట్లు సాధించి రికార్డు మెజార్టీతో పార్లమెంటులో అడుగుపెట్టాడు. ఆ తర్వాత ఓటమనేదే ఎరుగకుండా తన రికార్డును తానే బద్దలు కొడుతూ 2019, 2024 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి



ఎంపీగా ఎన్నికవుతూ వస్తున్నాడు.

**ఓటమి ఎరుగని నేత పర్వేష్.. రికార్డు రిపీట్..!**
ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌కే చెమటలు పట్టించిన పర్వేశ్ వర్మ తన రాజీకయ జీవితంలో ఎప్పుడూ ఓటమనేదే ఎరుగరు. తాజాగా న్యూ ఢిల్లీలోనూ అదే రికార్డు రిపీట్ చేశారు. రాజకీయ విశ్లేషకుల అంచనాలు నిజం చేస్తూ న్యూ ఢిల్లీలో ఆప్ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించి పీడ కలను మిగిల్చారు. ఇప్పటికే జంగ్‌పురాలో ఆప్ అగ్రనేత మనీష్ సిసోడియా బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో పరాజయం పాలయ్యారు. కల్కాజీలో సీఎం ఆతిషీ గెలుపు ఒక్కటే ఆప్ పార్టీకి ఊరటనిచ్చే అంశం. ఇక కేజ్రీవాల్‌పై గెల్చిన పర్వేశ్ వర్మనే ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేయడం దాదాపు ఖరారైందనే ప్రచారం జరుగుతోంది.

## ఏచూరి రాములమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా లక్ష గాయత్రీ జప యజ్ఞం



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మిర్యాలగూడ అశోక్ నగర్ స్వగృహంలో ఏచూరి రాములమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి పెద్ద అల్లుడు వెంపటి వెంకటేశ్వర్లు, కుమార్తె వెంపటి లక్ష్మి, చిన్నల్లుడు కొండూరు ప్రవీణ్ కుమార్, కుమార్తె కొండూరు ప్రసన్నలక్ష్మి లక్ష గాయత్రీ జప యజ్ఞాన్ని అద్భుతంగా నిర్వహించారు. విచ్చేసిన అతిథులందరికీ యజ్ఞ నిర్వాహకులకు గాయత్రీ మాత ఆశీస్సులు లభించాయి. ఈ సందర్భంగా, అతిథులు యజ్ఞంతో పాటు లక్ష గాయత్రీ జప యజ్ఞం తల్లి జ్ఞాపకార్థం నిర్వహించడం చాలా మంచిదని కొనియాడారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట్, ఫిబ్రవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి, పోమల్ పల్లి గ్రామాల మధ్యలో గుట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రిక ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్ కుమార్, త్రిప్పిశెట్టి సుదర్శన్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, పోమాలపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి , బంద మల్లేష్, నాయకులు శ్రీనివాసరావు,గుబ్బ అశోక్ ,శ్యామ్ కుమార్, మల్లేష్ గౌడ్, కానం నర్సింలు గౌడ్ ,వీరమల్ల అనిల్ కుమార్ , ఏర్పుల లింగం , కుమ్మరి కరుణాకర్ , వట్టెల లింగం , సూరం శ్రీనివాస్ , మావిళ్ళ రమేష్ పాల్గొన్నారు.

## వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కేవీఎన్ రెడ్డి

**తలకొండపల్లి, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల గ్రామంలో వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవీయన్ రెడ్డి మాట్లాడుతూ, “దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించడానికి కట్టుబడి ఉన్నాము” అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, దేవాలయ కమిటీ సభ్యులు మరియు ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని టీ ఎస్ ఎస్ ఓ డిమాండ్

**ఉట్నూర్, ఫిబ్రవరి 8 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల సన్ షైన్ బోనాఫైడ్ అవకతవకల అంశం తెరపైకి రావడంతో లక్షలాది నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. నకిలీ సర్టిఫికెట్స్ తో ఉద్యోగాలు పొందిన 35 మంది ఉపాధ్యాయులను హైదరాబాద్ DEO తొలగించడం జరిగింది. ఈ నేపథ్యంలో, ఉట్నూర్ పాఠశాల అనుమతి రద్దు చేసి విద్యార్థులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. ఈ మేరకు టీ ఎస్ ఎస్ ఓ ప్రతినిధులు MEO కు వినతి పత్రం అందించారు. MEO నిజ నిర్ధారణ చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. మండలాల్లో స్పోర్ట్స్ అఫ్ ఇండియా



అథారిటీ గుర్తింపు లేని కాలేజీల నుండి ధ్రువీకరణ పత్రాలతో ఉపాధ్యాయులుగా నియామకాలు జరిగాయని MEO దృష్టికి తీసుకెళ్లారు. ఏజెన్సీలో విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాల నిర్వహించడం, ఇంద్రవెల్లి లో అనుమతి లేని తరగతులు నిర్వహిస్తూ జిల్లా విద్యా శాఖను బేఖాతరు చేయడం వంటి అవకతవకలతో సన్ షైన్ స్కూల్ అనుమతి రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇతర స్కూల్‌లలో ప్రవేశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం ( TSSO ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞశీల్, జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత, ఉట్నూర్ డివిజన్ ఇంచార్జి గాయేక్వాడ్ భారత్ పాల్గొన్నారు.

## సిఐటియు కన్వీనర్ కమిటీ సమావేశం



**ఆమనగల్, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ లో సిఐటియు కన్వీనర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆశీర్వాదం అధ్యక్షత వహించారు. సిఐటియు ఆమనగల్ ఏరియా కన్వీనర్ జె పెంటయ్య మాట్లాడుతూ, “ఈనెల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా నిరసన 10న ఉంటుంది కాబట్టి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుండి హమాలి గ్రామపంచాయతీ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. కడ్తాల్ మండల హమాలి సంఘం అధ్యక్షులు అమాలి రమేష్, కడ్తాల్ గ్రామపంచాయతీ మండల ప్రధాన కార్యదర్శి ఆశీర్వాదం, ఆమనగల్ మండల అధ్యక్షులు పాండు, ప్రధాన కార్యదర్శి పర్వతాలు, మండల కోశాధికారి లక్ష్మణ్ నాయక్, ఆమనగల్ హమాలి మండల అధ్యక్షులు శత్రువు నాయక్, తలకొండపల్లి హమాలి సంఘం నాయకులు లక్ష్మణ్, రాములు, సిహెచ్ మహేష్, జంగయ్య, బిక్షపతి, లక్ష్మణ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## నేడు ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ భూమి పూజ

**వంగూర్, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో నేడు ఉదయం 9:30 గంటలకు ఇందిరమ్మ ఇంటి నమూనా భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి పాల్గొననున్నారు. వంగూరు మండల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వంగూర్ మండల పార్టీ అధ్యక్షులు మరియు కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు దిశా నిర్దేశం చేశారు. ఆయన కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

## బండారు నాగరాజుకు ప్రజా ఏక్తా పార్టీ బి ఫారమ్ అందచేసిన బోనాల శ్రీనివాస్



**హైదరాబాద్, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్స్ నియోజకవర్గం ఎన్నికల నిమిత్తం బండారు నాగరాజుకు ప్రజా ఏక్తా పార్టీ బి ఫారమ్‌ను ప్రదానం చేశారు. ఈ బి ఫారమ్‌ను ప్రజా ఏక్తా పార్టీ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షుడు బొనాల శ్రీనివాస్, హైదరాబాద్ గౌలిగూడ చమనలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బొనాల శ్రీనివాస్ మాట్లాడుతూ, “టీచర్ల హక్కులను రక్షించడానికి మరియు రాజకీయాల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించడానికి పార్టీ కట్టుబడి ఉంది” అని తెలిపారు. బండారు నాగరాజు, విద్యా రంగంలో తన కృషితో సుపరిచితులు, ఈ మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నియోజకవర్గంలోని టీచర్ల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**గోపాల్ పేట్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డ సంఘటన మండల పరిధిలోని తాడిపర్తి సమీపంలో చోటుచేసుకుంది వివరాల ఇలా ఉన్నాయి. వనపర్తి పట్టణం కుమ్మరి గేరి కాలనీకి చెందిన బొడ్డుపల్లి చిన్న(30) ఆదివారం సాయంత్రం బైక్ పై గోపాల్ పేట నుండి వనపర్తి వెళుతుండగా వనపర్తి నుండి గోపాల్ పేట్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం తాడిపర్తి గ్రామ సమీపంలోని జమ్మి చెట్టు వద్ద బైకును ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బైక్ పై వెళ్తున్న చిన్న తీవ్రంగా గాయపడ్డాడు చికిత్స కోసం అతడిని అంబులెన్స్ లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడే చికిత్స పొందుతున్నాడు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# ప్రజల సౌలభ్యం కోసం ఫంక్షన్ హాల్స్ ఉపయోగపడాలి





**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావు**





**ఆమనగల్లు, ఫిబ్రవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ప్రజల యొక్క అవసరాలకు శుభకార్యాలకు పంక్షన్ హాల్స్ అందుబాటులో ఉండి ఉపయోగపడాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఆమనగల్లు మండల పరిధిలోని గౌరారం గ్రామంలో సి.హెచ్ శ్రీదేవి భాస్కరరావు నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.బి గార్డెన్ (పంక్షన్ హాల్)ను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పంక్షన్ హాల్స్ సామాన్యులకు అందుబాటు ధరలో ఉండి, ఉత్తమ సేవలందించాలని ఆయన కోరారు. ఈ రోజులో ప్రతి ఒక్కరూ చిన్నా, పెద్ద శుభకార్యాలు పంక్షన్ హాల్లోనే జరుపుతున్నారని అన్నారు. సామాజిక సేవా దృక్పథంతో, యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన సేవలందించి మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. పంక్షన్ హాల్ ప్రారంభ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణ రావు, ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి, జర్పుల దశరథ్ నాయక్, కండె హరిప్రసాద్, అనురాధ పత్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం, మండల అధ్యక్షుడు జగన్, శెట్టిపల్లి మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం, పొనుగోటి అర్జున్ రావు, మాజీ ఎంపీపీ అనిత విజయ్ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీటీసీ నిట్ట నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ సంఘ సేవకర్త పాపిశెట్టి రాము, ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షుడు ఎంగిలి ప్రసాద్, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, మెకానిక్ బాబా, మహేష్, శివ, తిరుపతి, శ్రీనివాస్ రావు, హన్మ నాయక్, సింగం సీనయ్య వీరేష్ గౌడ్, రాంరెడ్డి, సీతారామారావు నిట్టి కోండల్, వేంకటయ్య, లక్ష్మణరావు, రామ్ రెడ్డి వెంకటేశ్వరరావు, మురళీధర్ రావు, శేఖర్ గౌడ్, శ్రీనివాసరావు నరేందర్ రెడ్డి తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినమాజీ మంత్రి



**వనపర్తి, ఫిబ్రవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి గార్డెన్స్ లో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్త సుమంత్ రెడ్డి ,అక్షయ వివాహ వేడుకలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మానాజీపేట సుదర్శన్ రెడ్డి, సూర్య చంద్ర వెంకటేశ్వర్ రెడ్డి,చిట్యాల రాము,శివ ,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి కార్టూనిస్ట్ కు రాష్ట్ర స్థాయి క్యాష్ అవార్డు



**వనపర్తి, ఫిబ్రవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జీ వి ఆర్ కల్చరల్ పౌండేషన్ హైదరాబాద్, హాస్యానందం మాస పత్రిక సంయుక్తంగా గత నెలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో.వనపర్తి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొండకింది శేషిరెడ్డి పాల్గొని విజేతగా నిలిచి క్యాష్ అవార్డును గెలుచుకున్నారు.ప్రభుత్వ పాఠశాలలలోని విద్యను కీర్తిస్తూ వేసిన కార్టూనులు ఈ పోటీలలో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఈ నెల 12వ తేదీ బుధవారం శ్రీత్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో నిర్వహించే ప్రత్యేక కార్యాక్రమంలో నగదు పురస్కారం, జ్ఞాపిక అందుకోనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి కె.వి. రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు.వనపర్తికి చెందిన కళాకారుడికి ఈ బహుమతి రావడం గర్వించదగిన విషయం అని విజేత శేషిరెడ్డిని సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడు ఉపాధ్యాయులు భైరోజు చంద్రశేఖర్, సేక్యానాయక్ , విజయభాస్కర్ రెడ్డి, బౌద్ధారెడ్డి,డా.శ్యాంసుందర్ ఆయనను అభినందించారు.

## సౌండ్ పొల్యూషన్ తో సతమతమవుతున్న జనాలు

**వనపర్తి, ఫిబ్రవరి 9(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి పట్టణంలో ప్రతిరోజు వార్డులలో తెల్లవారితే చాలు జీవనాధారం కోసం చేసే వ్యాపారస్తులు మొదలుకొని, మున్సిపల్ కార్పొరేషన్ చెత్త ట్రాక్టర్లు,టబ్బులు,బకెట్లు, అల్లం వెల్లిపాయ వ్యాపారస్తులు ప్రతి దానికి స్పీకర్ పెట్టి ఉదయాన్నే అందరికీ,చదువుకునే పిల్లలకి ఇంట్లో ఉండే వాళ్లకు సౌండ్ పొల్యూషన్స్ చేసుకుంటూ అందరినీ ఇబ్బంది పెడుతున్నారు. లేవగానే ప్రజలను వార్డుల్లో ఇబ్బంది పెడుతున్నారు.కొద్దిగా స్ట్రిక్టుగా పోలీసులువారిపై దృష్టి పెట్టాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా వారికి పోలీసువారు వార్నింగ్ ఇచ్చి లౌడ్ స్పీకర్ల బదులుగా ఏదైనా ప్రత్యామ్నాయం,చూయించాలి లేదా పూర్తిగా వాటిని బంద్ చేయించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## దేవాలయాల అభివృద్ధి సహకారం అందిస్తా

**– సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గ్రామంలో పర్యటించడం సంతోషంగా ఉందని, నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా దేవాలయాల అభివృద్ధికి సహకారం అందిస్తున్నామని, మున్ముందు కూడా ఈ సహకారం కొనసాగుతుందని తెలిపారు. గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పి.లింగారెడ్డి, అల్వాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పరమేశ్వర్, బన్నె శ్రీను, బన్నె శ్రీధర్, రాములు, ఎల్.ఆంజనేయులు, రామకృష్ణలతో పాటు గ్రామస్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

**–వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**వరంగల్,9 ఫిబ్రవరి, (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఫిబ్రవరి 10వ తేదీ (సోమవారం) వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ (ఎమ్మెల్సీ ) టీచర్ కన్స్టిట్యూన్సీ ఎన్నికలు మరియు పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని సూరజ్ నగర్ కాలనీ పేస్-3 లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి , డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, స్థానిక మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ, మాజీ కౌన్సిలర్లు కోషిక ఐలయ్య, బొక్క రవీందర్ రెడ్డి, నాయకులు కొత్త కుర్మ శివ కుమార్, గుండ్ల పల్లి దన్ రాజ్ గౌడ్,కుంట గోపాల్ రెడ్డి, మేతరీ దర్శన్,రేవల్లే యాదగిరి, గుండా ధన్ రాజ్ విజయానంద్ రెడ్డి సామ భీంరెడ్డి, దాసరి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్కాలర్షిప్ కు ఎంపికైన నాగ్సన్ పల్లి విద్యార్థి

**మెదక్ ప్రతినిధి (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
మండల పరిధిలోని నాగ్సాన్పల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి చెలిమేటి ఎలంధర్, నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కి ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు దీంతో విద్యార్థి ఎలందర్ కు సంవత్సరానికి 12000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు స్కాలర్షిప్ లభిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ కిషన్, గైడ్ టీచర్, తెలిపారు

## అభివృద్ధికై అనునిత్యం ప్రయత్నం చేశా తప్పులు జరిగి ఉంటే క్షమించండి

**-29వ వార్డు కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి**



**వనపర్తి, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
అభివృద్ధికై అనునిత్యం ప్రయత్నం చేశాను ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఏవైనా తప్పులు చేసి ఉంటే పెద్ద మనసుతో క్షమించండి సన్మాన సభలో భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలో 29 వ వార్డు లో స్థానిక కౌన్సిలర్ భారతీ ప్రేమ్ నాథ్ రెడ్డి పదవి కాలం ముగిసిన సందర్భంగా 29వ వార్డు కాలనీ వాసులు సన్మాన సభ ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ ప్రేమరెడ్డి మాట్లాడుతూ అనునిత్యం వార్డు అభివృద్ధి కోసం కృషి చేశానని ఈ ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఏవైనా పొరపాట్లు చేసి ఉంటే నేను చేసిన అభివృద్ధిలో ఏవైనా తప్పులు జరిగి ఉంటే క్షమించాలని, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఎప్పటికి మీ అందరి ఆశీస్సులు ఉండాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి,గట్టయ్య,ప్రకాష్, బాలప్ప,సత్యనారాయణగౌడ్, ఈశ్వర్ రెడ్డి,బాలకృష్ణ,యుగంధర్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి, చంద్రశేఖర్,రవికాంత్, పాండురంగయ్య శెట్టి, బాలకృష్ణ యాదవ్ వార్డు మహిళలు, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గణేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన షాంపూరి గణేష్ (32) తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి 20,000 రూపాయలు మరియు స్నేహితుల సహకారంతో లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం కలిపి 1,20,000 రూపాయలు గణేష్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ భార్య శివ లీల, అన్న మల్లేష్ మరియు ఆనంద్, బాలస్వామి, రామస్వామి, వెంకటయ్య, శ్రీనివాసులు, విష్ణు, శేఖర్, యశ్వంత్, శ్రీను, సుదర్శన్, ఆంజనేయులు, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలు ప్రజలను పట్టిస్తున్నారని ఎమ్మెల్యే వంశీకృష్ణ విమర్శ



**అచ్చంపేట, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణ పరిధిలో బిఆర్ఎస్ మరియు బిజెపి నాయకులు ప్రజలు తప్పదోవా పట్టిస్తున్నారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విమర్శించారు. ఆదివారమున మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో, కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఎన్నో విజయాలు సాధించామని, ప్రజల సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వంశీకృష్ణ మాట్లాడుతూ, "రైతు రుణమాఫీ, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, కుల గణన, బీసీ కమిషన్, రైతు కమిషన్, విద్యా కమిషన్ తదితర కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం జరిగింది," అని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

### షాద్ నగర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ డీకే అరుణ



**షాద్ నగర్, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
షాద్ నగర్ పట్టణంలోని శాస్త్ర స్కూల్లో బిల్లింగ్ పైనుండి దూకి మృతి చెందిన విద్యార్థి నీరజ్ తండ్రి షాద్నగర్ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్ కుటుంబ సభ్యులను ఉమ్మడి పాలమూరు ఎంపీ డీకే అరుణ పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా హరి భూషణ్ తన కుమారుడు మృతి చెందిన విషయాన్ని ఎంపీ డీకే అరుణకు వివరించారు. నీరజ్ మృతి పట్ల ఎంపీ డీకే అరుణ విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపి, మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొని, హరిభూషణ్ పటేల్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణానికి చెందిన పలుకు బిజెపి నాయకులు హరిభూషణ్ పటేల్ ఇంటికి విచ్చేశారు.

## ఆమనగల్లులో భారీ అగ్నిప్రమాదం

**గోదామును చుట్టుముట్టిన అగ్ని ప్రహారం - భారీ ఆస్తి నష్టం**



**ఆమనగల్లు, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు పట్టణంలో ఆదివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న పాత గోదాములో అకస్మాత్తుగా మంటలు చెలరేగి క్షణాల్లోనే వ్యాపించాయి. మంటలు తీవ్రమవుతుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగా, ఫైర్ ఇంజన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. మంటలు మరింత వ్యాపించకుండా సమయానుకూలంగా చర్యలు తీసుకోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే, ఈ ఘటనలో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది. గోదాములో పెద్ద మొత్తంలో నిల్వ ఉంచిన సామగ్రి దగ్ధమైనట్లు తెలుస్తోంది. అయితే, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## చిన్నతనం నుంచి బాలికల్లో ధైర్యాన్ని నూరిపోయాలి

**-కాజీపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి**



**కాజీపేట, 9ఫిబ్రవరి, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిన్నతనం నుంచి బాలికల్లో ధైర్యాన్ని నూరిపోయాలని కాజీపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా ,ఇంకా ఏమైనా జరిగినా వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. ఇంట్లో చెబితే తనను నిందిస్తారని బాలికలు భయపడొద్దు. లేదంటే ఆ సమస్య పెద్దగా మారే ప్రమాదం ఉంది. పిల్లలు చెప్పే విషయాన్ని తల్లిదండ్రులు సావధానంగా వినాలని,అంతే కానీ వారి మనసుకు కష్టం కలిగేలా మాట్లాడకూడదన్నారు. ఫిర్యాదు చేస్తే సమాజంలో ఏమనుకుంటారో అని తల్లిదండ్రులు కూడా భయపడొద్దని,ఆపద సమయంలో బాలికలు వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నెక్కొండ,ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన దగ్గు సతీష్ రావు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సతీష్ రావు భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము,రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు,మాజీ సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్, సీనియర్ నాయకులు సూరం రాజిరెడ్డి,నెక్కొండ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మేకల వంశీకృష్ణ,మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్, ఠాగూర్ కిషన్,గుండెబోయిన శ్యాంసుందర్,చౌటపల్లి అయిలయ్య,గుండెబోయిన రామకృష్ణ,మేకల వెంకటనారాయణ,కూనూరు నాగయ్య,బోయిని నరేందర్, భూక్య వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## ఘనంగా వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం






**తలకొండపల్లి, ఫిబ్రవరి 9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యం,తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక అతిథులుగా హాజరై స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారి కల్యాణం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించిన ప్రజాప్రతినిధులు భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, "భక్తుల విశ్వాసానికి ప్రతీకగా లక్ష్మీ నరసింహ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటాయి. ప్రజలందరూ సుఖశాంతులతో, ఐక్యంగా వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, "వెల్జాల్ గ్రామం భక్తిభావంతో మునిగిపోయింది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో విలువలను పెంపొందిస్తాయి" అని అన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించడంతో పాటు స్వామివారి మహా ప్రసాద వితరణ జరిగింది. మహోత్సవం సందర్భంగా ఆలయం ప్రత్యేకంగా అలంకరించబడింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని అభీష్ట సిద్ధిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, గ్రామస్థులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి,9 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం 2005-06వరకు చదువుకున్న స్నేహితులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ,ప్రభ శౌరి,అసన్తీనా సత్యనారాయణ, హేమలత, పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వాహకులు రాం ప్రసాద్, నదీమ్, అశోక్,రఫీ, కల్పన,స్రవంతి,రమేష్,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

